గాడిద మరియు ఒంటె

అనగనగా ఒక గాడిద మరియు ఒంటె స్నేహంగా నివసిస్తూ ఉండేవి.

ఒక రోజు అవి క్యాబేజి తోటకు మేయడానికి వెళ్ళాయి. అవి తింటూ ఉండగా గాడిద గట్టిగా అరచింది. తోట మాలి వచ్చి ఒంటెను కొట్టాడు. ఆ ఒంటెకు, గాడిద పైన చాలా కోపం వచ్చింది.

తర్వాత ఒకరోజు అవి రెండూ ఒక పండ్ల తోటలోకి వెళ్ళడానికి నదిని దాటాలని అనుకున్నాయి. గాడిద, ఒంటె వీపు పై ఎక్కి కూర్చున్నది. నది మధ్యకు రాగానే ఒంటె డ్యాన్స్ చేయడం ప్రారంభించింది. వీపు పైన ఉన్న ఆ గాడిద నీటిలో పడి మునిగిపోయింది.

కథలోని నీతి:-

కుక్క కాటుకు చెప్పు దెబ్బ

ms badi.com

LIVEWORKSHEETS